

ఏనుగుల ఘీంకారాలతో బెంబేలు

ప్రజాశక్తి - చంద్రగిరి: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, మూలపల్లిలో గజరాజులు ఘీంకరిస్తున్నాయి. ఏనుగులు శేషాచలం అడవి నుండి బయటకు వచ్చి రోడ్లపై స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం చిన్న రామాపురంలోనికి ఏనుగుల గుంపు రావడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. సోమవారం రాత్రి పది గంటల ప్రాంతంలో ఏనుగుల మంద రోడ్డుపై హల్చల్ చేశాయి. ఏనుగులు రైతుల పంటపొలాలను ధ్వంసం చేస్తున్నాయని, పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఏనుగులు సంచరించిన ప్రాంతాలను పరిశీలించి అటవీశాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అటవీశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఏనుగుల సంచారాన్ని నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు.. రేపు గాలి, వాన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో నేడు రేపు విపరీతమైన గాలులతో కూడిన భారీ నుండి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అధికారులందరూ

మునిగిపోయిన అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. తీర ప్రాంతంలోని ఐదు మండలాలు, చిట్టమూరు, ఓజిలి, దొరవారి సత్రం, పెళ్లకూరు, సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లోని చెరువులు, రోడ్లు, కాజ్‌వేలు, లో లైన్ ప్రాంతాలను నిరంతరం పరిశీలించాలని, వరద నీటితో మునిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుని అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ఏడతెరిపి లేని వర్షాలు.. తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో ఏడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే వాగులు, వంకలు, చెరువులు, డ్యాములు నిండిపోయి వరద నీరు ప్రవహిస్తోంది. జిల్లా యంత్రాంగం చెరువులు తెగిపోకుండా ఉండేందుకు అప్రమత్తమయ్యారు. రేణిగుంట మల్లిమడుగు డ్యామ్, కళ్యాణి డాం, వరద నీరు వచ్చి చేరడంతో ఈ అర్ధరాత్రి మల్లిమడుగు డ్యామ్ గేట్లను ఎత్తివేసే అవకాశాలున్నాయి.తిరుపతి జిల్లాలో అత్యధిక వర్షపాతం గూడూరు మండలంలో నమోదయింది. అత్యల్పం పాకాల మండలంలో నమోదయింది. సోమవారం రాత్రి 8 గంటల నుండి మంగళవారం సాయంత్రం వరకు వర్షపాతం నమోదైన వివరాలు ఎలా ఉన్నాయి. గూడూరు...63.6, పెళ్లకూరు...47.0, కోట...46.4, ఓజిలి..45.0, వాకాడు...44.0, నాయుడుపేట...38.6, చిట్టమూరు...38.0, బాలాయపల్లి...31.0, దొరవారిసత్రం...29.8, పెళ్లకూర్...25.2, తడ...24.8, డక్కిలి...24.6, వెంకటగిరి...22.8, సత్యవేడు...22.2, సూళ్లూరుపేట...21.2, శ్రీకాళహస్తి...21.2, వడమాలపేట...19.8, బుచ్చి నాయుడు కండ్రిగ...19.6, నాగలాపురం...19.0, వరదయ్యపాలెం...18.4, ఏర్పేడు...18.2, తొట్టంబేడు...17.8, పుత్తూరు...17.8, రేణిగుంట...16.8, నారాయణవనం...15.2, కెవిబి పురం...14.2, తిరుపతి (గ్రామీణ)...13.8, రామచంద్ర పురం...12.6, తిరుపతి (అర్బన్)...12.4, యర్రావారిపాలెం...12.0, చిన్నగొట్టిగల్లు...11.8, పిచ్చాటూరు...11.2, చంద్రగిరి...11.0, పాకాల...8.0 మి.మీ. వర్షపాతం కురిసినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

పలు రైళ్లు రద్దు.. తుఫాను ప్రభావంతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. మంగళవారం, బుధవారాల్లో తిరుపతి విశాఖపట్నం మధ్య నడిచే రైళ్లని రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు. **రద్దయిన రైళ్ల వివరాలు:** 08584 తిరుపతి-విశాఖపట్నం మీద నడిచే రైలు (మంగళవారం), 22708 తిరుపతి-విశాఖపట్నం మధ్య నడిచే రైలు 29వ తేదీ వరకు రద్దు, 17480 తిరుపతి-పూరి మధ్య నడిచే రైలు ఈనెల 28వ తేదీ వరకు రద్దు చేశారు. 17479 పూరి - తిరుపతి మధ్య నడిచే రైలు ఈనెల 30వ తేదీ వరకు రద్దు చేశారు. 1852 తిరుపతి -విశాఖ మధ్య నడిచే రైలు ఈనెల 28వ తేదీ రద్దు చేశారు. 18464 బెంగళూరు-భువనేశ్వర్ మధ్య నడిచే రైలు 29వ తేదీ వరకు రద్దు చేశారు. 17210 బెంగళూరు - కాకినాడ మధ్య నడిచే శేషాద్రి ఎక్స్‌ప్రెస్ ఈనెల 28వ తేదీ వరకు రద్దు చేశారు. 17248 ధర్మవరం -నర్సాపురం మార్గంలో నడిచే రైలు ఈనెల 29వ తేదీ రద్దు చేశారు. **రీ షెడ్యూల్ చేసిన రైళ్ల వివరాలు:**12836 బెంగళూరు - హతియా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 28వ తేదీ వరకు రీ షెడ్యూల్ చేశారు. 12246 బెంగళూరు-హౌరా మధ్య నడిచే దురంతో ఎక్స్‌ప్రెస్ 28 వరకు రీ షెడ్యూల్ చేశారు. రైలు నెంబర్ 12864 బెంగళూరు నుంచి హౌరా వెళ్ళు రైళ్లను ఈనెల 28వ తేదీ వరకు రీ షెడ్యూల్ చేశారు. రైలు నెంబర్ 13433 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బెంగళూరు నుంచి మాల్దా వెళ్లే రైలు ఈనెల 28వ తేదీ వరకు రీ షెడ్యూల్ చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో మేయర్ పర్యటన

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న తిరుపతి నగర్ మేయర్ డాక్టర్ శిరీష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మంగళవారం పర్యటించారు. 14వ డివిజన్ కేశవాయన గుంటలో వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సహాయ కార్యక్రమాలను పరిశీలించారు.

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు.. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ (ఇంచార్జ్), కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు.

లోతట్టుప్రాంత ప్రజలకు పర్యాట్లు.. వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. అలాగే మజ్జిగకులవ నీటి మళ్లింపుపై తక్షణ చర్యలు తీసుకుని కేశవాయనగుంట వాసులకు డ్రైనేజ్ సమస్య లేకుండా చూడాలని ఎస్‌ఈ శ్యామ్ సుందర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.

పునరావాస కేంద్రాల పరిశీలన.. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బంది పడే ప్రజల సౌకర్యార్థం నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ (ఇంచార్జ్), కమిషనర్ ఎన్. మౌర్య మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటన

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి - రామచంద్రపురం : తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం, చిగురువాడ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నది తాత్కాలిక రహదారిని పరిశీలించి, రోడ్డు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం రాయలచెరువు, గుర్రపు తూము, కుక్కల గండి, నక్కల తూములను, పెద్దేటి వంక వరద ప్రవాహాన్ని పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు. పిల్లారి కోన చెరువును పరిశీలించి జల హారతి సమర్పించారు. రామచంద్రాపురం ఎస్సీ కాలనీలో రోజా, రమేష్‌లకు చెందిన పూరిగుడిసెపై భారీ వృక్షం విరిగిపడడంతో పూరిగుడిసె పూర్తిగా నేలమట్టమయింది. ఎమ్మెల్యే వారిని పరామర్శించి, సహాయం అందజేయాలని ఆదేశించారు.

ప్రజాశక్తి-గూడూరు టౌన్ :మొంథా తుఫాన్ ప్రభావంతో గూడూరు మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గూడూరు మండల పరిధిలోని విందూరులో, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తుఫాన్ చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని గూడూరు డి.ఎల్.డి.వో వాణి రెడ్డి, ఎంపిడిఓ మధుసూదన్ రావులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించామని, ఉచిత వసతి, బోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

రెయిన్ కోట్‌లు, భోజన ప్యాకెట్లు వితరణ.. తుపాను నేపథ్యంలో గూడూరు మండల పరిధిలోని పోటు పాలెం గ్రామంలోని ఎస్టీ కాలనీ, శారద నగర్ ప్రాంతాల్లో అధికారులు పర్యటించి బోజన ప్యాకెట్లు, రెయిన్ కోట్‌లు, గొడుగులును అందచేశారు.

చెన్నూరు, నేపాల్ గిరిజన కాలనీ, వై.ఎస్ఆర్ గిరిజన కాలనీలలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్న

గిరిజన కాలనీలలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

వారు, దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలల్లో లేదా హాస్టల్స్‌లో ఉండేలా పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి వసతి, బోజన సదుపాయం కల్పించామన్నారు. గిరిజనులకు అండగా ఉంటానని తెలిపారు. ప్రజలకు ఇబ్బది లేకుండా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు.

చెరువులు, వాగుల పరిశీలన

ప్రజాశక్తి - చిట్టమూరు : తుపాను నేపథ్యంలో చిట్టమూరు మండల పరిధిలోని వాగులను, చెరువులను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, గూడూరు ఇంచార్జ్ ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఎల్లసిరి చెరువును

చిట్టమూరు మండల పరిధిలోని వాగులను, చెరువులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, స్పెషల్ ఆఫీసర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

పరిశీలించి పొర్టుట్టుకు సరిపడా సంచులను అందిస్తామని తక్కువ పడితే దగ్గరలోని వనరులను సమకూర్చుకోవాలని నాయకులకు సూచించారు. అనంతరం చిట్టమూరు పిట్టివానిపల్లి మధ్య మార్గాన్ని, కొత్తగుంట, మల్లం రోడ్డు మార్గాలను పరిశీలించారు.

అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: తుపాను నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని బి.ఎన్ కండ్రిగ మండల టిడిపి నాయకులు ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు విజ్ఞప్తి చేశారు. చెరువులు, కాలువల వద్దకు వెళ్లరాదని, ప్రయాణాలు అత్యవసరమైతేనే చేయాలని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మండల పరిధిలో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైయస్సార్సీపి మండల కన్వీనర్ మణి నాయుడు సూచించారు.

ప్రజాశక్తి - వాకాడు: తుపాను నేపథ్యంలో వాకాడు మండలంలో మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశి సునీల్ కుమార్ పర్యటించారు. స్వర్ణముఖి బ్యారేజ్ వద్ద గేట్లు పరిస్థితి, వరద ప్రవాహాన్ని పరిశీలించి ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇరిగేషన్ డిఈల ద్వారా స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం బాలిరెడ్డిపాలెం స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనను పరిశీలించారు. బ్యారేజ్ నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు వంతెన మునిగిపోతున్నందున హై లెవెల్ వంతెనను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తూపిలిపాలెం సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించారు. మత్స్యకారులకు అండగా ఉంటామని తెలిపారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తుఫాను ప్రత్యేక అధికారి అరుణ్ బాబు, తహశీల్దార్, ఎంపీడీవోలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తూపిలి పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న సముద్ర తీరాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఎస్పి సుబ్బరాయుడు, డీఎస్పీ గీతా కుమారిలున్నారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం చిత్తూరు నుండి సీఈవో రవికుమార్ నాయుడు బుచ్చినాయుడు కండ్రిగ మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ తుపాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజాశక్తి -దొరవారిసత్రం :లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించాలని సూళ్లరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అధికారులకు అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తనయా వద్ద ఉన్న కాళంగి వంతెనను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కాళంగి నది ఉధృతంగా ప్రవహిస్తోందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోని గర్భవంతులను గుర్తించి, సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికికి తరలించాలన్నారు.

ప్రజాశక్తి - బాలాయపల్లి : తుఫాను నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వంతెనలు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని తుఫాను ప్రత్యేకాధికారి గోపీనాయక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక సచివాలయంలో మండలశాఖాదికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తుఫాను నేపథ్యంలో తడుకు గ్రామపంచాయతీలో ఎంపీడీవో శ్రీదేవి, తడుకు సర్పంచ్ పాశం వెంకటేష్, బొబ్బిలి యాదవ్, పంచాయతీ సెక్రటరీ అనిల్, వీఆర్వోలు ఫిరోజ్, జయపాల్ పర్యటించారు. గ్రామస్తులకు జాగ్రత్తలను వివరించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయుటకు పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ. డిఇ లోకేష్ , ఏఇలు, శానిటరీ ఇన్స్పెక్టర్, పురపాలక సంఘ సిబ్బంది పలు ప్రాంతాలను పర్యవేక్షించారు. లోతట్టు ప్రాంతమైన గంగమాంబ పురం వాసులను చౌటూరు పునరావాస కేంద్రానికి వెళ్లవలసిందిగా సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 70750 67503 నంబరును సంప్రదించాలని తెలిపారు.

కూలీలను ఆదుకోవాలి : సిపిఎం నాయకులు దాసరి జనార్ధన్

ప్రజాశక్తి - సత్యవేడు :తుఫానుతో ఉపాధి కోల్పోయిన గిరిజనులు, దళితులకు నిత్యావసర వస్తువులు ప్రభుత్వం ఉచితంగా అందించి వారిని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని శాకలను అప్రమత్తం చేస్తోందని, కానీ పనులు లేక కడుపు మాడ్చుకుంటున్న కూలీల పరిస్థితిపై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ మండలాల్లో రోడ్లు దుస్థితికి చేరుకున్నాయని, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని.. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ధ్వజమెత్తారు. ఆరోగ్య సమస్యలతో గ్రామీణలు ఆసుపత్రులకు వెళ్లేందుకు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్లపై వరద నీరు పొంగి పొర్లుతోందని, బ్రిడ్జిలు నిర్మించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వరుస వర్షాల నేపథ్యంలో కూలీలు పనుల్లేక ఇబ్బంది పడుతున్నారని వారికి నిత్యావసరాలు అందించాలని కోరారు.

పొంగి పొర్లిన వాగులు, వంకలు.. నీట మునిగిన యానాది కాలనీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంపై మొంథా తుపాను ప్రభావం స్వల్పంగానే ఉంది. అక్కడక్కడా కల్వర్టులు, విద్యుత్ స్థంభాలు దెబ్బతిన్నాయి. పొలాల్లోకి భారీగా నీరు చేరింది. పలు వాగుల వద్ద వరద ఉధృతి పెరిగి రాకపోకలు స్థంభించాయి. సోమవారం ఉదయం నుంచి ప్రారంభమైన జల్లులతో కూడిన వర్షం మంగళవారానికి మోసరుగా మారింది. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి చుట్టూ వర్షపు నీరు చేరడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. సున్నపు వాగు, చిట్టత్తూరు వాగు పొంగడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. కమ్మకొత్తూరు వద్ద కల్వర్టు దెబ్బతింది. శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ముళ్లపూడి, ఈదులకాలువ యానాది కాలనీలు ముంపునకు గురికావడంతో తహశీల్దార్ జనార్ధన్ రాజు అక్కడ పర్యటించారు. పునరావాస ఏర్పాట్లు చేశారు. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో 9 పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలకు ముంపు ముప్పు ఉన్న 393 మంది ప్రజలను తరలించారు. నారాయణవనంలో వేలూరు కండ్రిగ ఎంపీపీ స్కూల్, తొట్టంబేడులో పొయ్య ఎంపీపీ స్కూల్, తొట్టంబేడు సచివాలయం, ఏర్పేడులో నచ్చునేరి, ముసలిపేడు, కోబాక, కందాడ ఎంపీపీ స్కూళ్లు, చింతలపాలెం అంగన్వాడి కేంద్రం, మేళ్లపాక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పునరావాస కేంద్రాలకు కేటాయించి ముంపు బాధిత ప్రజలను తరలించారు. వారికి ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.

కూలిన గిరిజనుల ఇళ్లు

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం, నచ్చనేరి పంచాయతీ, గిరిజన కాలనీలో చిన్న తంబి అనే గిరిజన యువకుడి పూరి గుడి సె వర్షాలతో సోమ వారం రాత్రి పూర్తిగా కూలిపోయింది. అలాగే నాగరాజు అనే మరో గిరిజనుడి ఇంటి గోడలు కూలిపోయా యి. పంచాయతీ కార్యదర్శి వెంకటముని ద్వారా సమాచారం అందుకున్న ఎంపీడీవో సౌభాగ్యమ్మ, ఎమ్మార్వో భార్గవి, టిడిపి మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడులు గిరిజన

కాలనీని సందర్శించి, 26 కుటుంబాలకు నచ్చనేరి అంగన్వాడి స్కూల్లో పునరావసాన్ని ఏర్పాటు చేశారు. నచ్చనేరి పంచాయతీలోని ఎస్టి కాలనీలో తుఫాన్‌తో దెబ్బతిన్న ఇళ్లను తపాలా దామోదరం రెడ్డి మంగళవారం సందర్శించారు. ఏర్పేడు ఎమ్మార్వో, ఎంపీడీవోలను బాధితులకు తక్షణ సాయం అందజేయాలని కోరారు. ఎస్టీ కాలనీలో కనీస సౌకర్యాలు లేవని, వర్షం కొనసాగితే ఇళ్లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఏర్పేడు మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి, పొలాల్లో రైతులు విద్యుత్ తీగలను తడి చేతులతో లేక తడి బట్టలతో ముట్టుకోరాదని, పాతబడిన భవనాల్లో నివాసం ఉండేవారు సురక్షత ప్రాంతాలకు వెళ్లాలని టిడిపి మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు తెలియజేశారు. మేర్లపాక పంచాయతీ, గిరిజన కాలనీలో మంగళవారం ఎమ్మార్వో భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు సందర్శించి 15 కుటుంబాలను సమీప ప్రాథమిక పాఠశాలలో పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి - నాయుడుపేట: ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని నాయుడుపేట మునిసిపాలిటీ ఛైర్ పర్సన్ కటకం దీపికా సూచించారు. తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నాయుడు పేట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు. వర్షాలు మరో రెండు మూడు రోజులు ఉండే అవకాశం ఉందని, ప్రజలు అవసరం లేకుండా బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరిన్ని జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా మెలగాలని తెలిపారు. నాయుడుపేట మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలియజేశారు. మంగళవారం లోతట్టు ప్రాంతాలను, ఉధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నదిని పరిశీలించారు.

స్వర్ణముఖి నదిని వద్ద మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా

అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి -కోట : కోట పట్టణంలోని శ్రీలక్షమ్మ గిరిజన కాలనీ, కాలువ గట్టు ప్రాంతాలలో టీడీపీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో దాదాపు 400 గిరిజన కుటుంబాలకు మంగళవారం అరటి పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తహశీల్దార్ కటారి జయజయరావు పర్యటించారు. కొత్తపట్నం పంచాయతీ పరిధి, గోవిందపల్లి గ్రామస్తులతో తుపానుపై చర్చించారు. గూడలి స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద స్థితిగతులను పరిశీలించారు.

అధికారుల అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: తుఫాను నేపథ్యంలో వెంకటగిరి నియోజకవర్గంలో ఏర్పడిన పరిస్థితులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం అధికారులతో సమీక్షించారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలనిఆదేశించారు.

చలి తీవ్రతతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - చిట్టమూరు: తుపాను నేపథ్యంలో చలి తీవ్రత ఎక్కువవటంతో మంగళవారం మన్నిమాల గ్రామానికి చెందిన వ్యక్తి పోలయ్య (85) మృతి చెందాడు. గ్రామస్తుల సమాచారం మేరకు పుడేటి పోలయ్య వర్షాలతో పెరిగిన చలికి తట్టుకోలేక వణుకుతూ ఉన్నారని, సాయంత్రానికి చలి ఎక్కువ కావడంతో మరణించారని తెలిపారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారని కూలి చేసుకుని బతికే వారిని తెలియజేశారు. విషయం తెలుసుకున్న వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియలకు 3000 రూపాయలు సాయం అందజేసారు.

పరకామణి వ్యవహారంపై

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : సిపిఎం

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుమల కొండపై పరకామణిలో జరిగిన అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణకు సిట్టింగ్ జడ్జితో కమిటీని ఏర్పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కందారపు మురళితోపాటు సిపిఎం నేతలు టి. సుబ్రమణ్యం, కే.వేణుగోపాల్, ఎస్.జయచంద్ర, మాధవ్, సాయిలక్ష్మి, ఆర్.లక్ష్మి,బుజ్జి, జయంతిలు పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారం భక్తుల మనోభావాలకు విఘాతం కలిగించేదిగా ఉందని స్వామివారికి భక్తితో సమర్పించే విరాళాలు టిటిడికి అందుతున్నాయా? లేదా? అన్న అనుమానం కలిగేలా పరకామణిలో ఘటనలు కనిపిస్తున్నాయని మురళి ఆరోపించారు. ఏపీ హైకోర్టు పరకామణి వ్యవహారంపై స్పందించిన తీరును తమ పార్టీ స్వాగతిస్తున్నదన్నారు. 28 రకాల అనుమానాలను నివృత్తి చేయడానికి సమగ్ర విచారణ జరిపించాలని హైకోర్టు భావించడాన్ని తాము సమర్థిస్తున్నామన్నారు. పరకామణి వ్యవహారం వెలుగులోకి రావడానికి కారకుడైన పాత్రికేయుడు మాచర్ల శ్రీనివాసులపై గతంలో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. మరో సీనియర్ జర్నలిస్టు శశి కుమార్ నాటి పోలీసు వేధింపులకు గురై జైలులో ఉండగానే మరణించిన విషయాన్ని కందారపు మురళి గుర్తు చేశారు. ఈ సందర్భాల్లో తమ పార్టీ అక్రమ నిర్బంధాలను తీవ్రంగా వ్యతిరేకించిందని, ప్రశ్నించిందని గుర్తు చేశారు. చట్ట పరిధిలో కాకుండా పరకామణి వ్యవహారంలో రాజీలు కుదుర్చుకోవడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తున్నదని దీనిపై సమగ్ర విచారణకు తాము డిమాండ్ చేస్తున్నామని కందారపు మురళి తెలిపారు. హైకోర్టు ప్రకటించినట్టు డిజి స్థాయి అధికారితో కాకుండా సిట్టింగ్ జడ్జితో ప్రభుత్వమే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. గత పాపాలలో బిజెపికి భాగం ఉంది, గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన పలు అక్రమాలలో, పాపాలలో బిజెపికి భాగస్వామ్యం ఉందన్న విషయాన్ని కందారపు మురళి స్పష్టం చేశారు. ప్రస్తుత బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి భావోద్వేగానికి గురై తాను ఉంటానో... పోతానో తెలియదని తనపై తీవ్ర ఒత్తిడి ఉందని మీడియా సమావేశంలో మాట్లాడారని దీనిపై పలు అనుమానాలు భక్తులలో వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నది తన సొంత పార్టీ నేతలా? బయటివారా? ఎవరన్నది వెల్లడి చేయకుండా భావోద్వేగానికి గురైతే ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించారు. భాను ప్రకాష్ రెడ్డి పై నిందితుని భార్య, జర్నలిస్టు శ్రీనివాసులు చేస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేశారు. పరకామణిలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర నివేదికను తీసుకోవాలని, పరకామణిలో చిన్న జియంగార్ మఠం పాత్ర గురించి లోతైన విచారణ చేయాలని 35 ఏళ్లుగా ఒకే వ్యక్తి పరకామణిలో పర్యవేక్షణకు ఎలా వెళ్తున్నారని క్లర్క్ స్థాయి కూడా లేని రవికుమార్‌కు వందలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో భక్తులకు వెల్లడి చేయాలని, ఈ కోణంలో సైతం విచారణ జరిపించాలని తిరుమల కొండపై వివిధ రకాల మఠాల నిర్వహణ, పాత్ర తదితర అంశాల గురించి సమగ్ర అవగాహనకు రావాల్సిన అవసరం ఉందని కందారపు మురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను ప్రజలు, భక్తుల ముందు పెట్టాలని కోరారు.

తుపాను నేపథ్యంలో వంట గ్యాస్ కష్టాలు

ప్రజాశక్తి - రేణిగుంట : తుఫాన్ ప్రభావంతో వలస కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు లేక అగచాట్లు పడుతున్నారు. గ్యాస్ సకాలంలో రాక, కట్టెలతో వంట చేయలేక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ బుక్ చేసిన 24 గంటల్లో ఇంటి వద్దకు గ్యాస్ డోర్ డెలివరీ చేయాలని, రేణిగుంట మండలంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందించాలని రేణిగుంట మండల తహశీల్దారును, జిల్లా సివిల్ సప్లయర్ అధికారులను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేణిగుంట మండలం, వినాయకనగర్‌లో సోమవారం ఉదయం 8 గంటలకు ఒక ఇంటిలో గ్యాస్ అయిపోయిందని, వెంటనే తమ ఫోన్ నుండి గ్యాస్ బుక్ చేసి హెచ్.పీ గ్యాస్ డెలివరీ బాయ్‌కి ఫోన్ చేసి గ్యాస్ సిలిండర్ అడగగా కొత్త నిబంధన ప్రకారం గ్యాస్ బుక్ చేసిన 14 రోజులు తర్వాత డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. తమిళనాడు నుండి గ్యాస్ డెలివరీ లారీ రాకపోవటంతో ఇప్పటికే చాలామంది వెయిటింగ్ లిస్టులో ఉన్నారని, ఇప్పటికే వినాయక నగర్ లో 16 మంది గ్యాస్ బుక్ చేసి వెయిటింగ్ లిస్టులో ఉన్నారని చెప్పారు. సమయానికి అందవలసిన గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడాన్ని అరికట్టాలని, మండల తహశీల్దార్, జిల్లా సివిల్ సప్లయర్ అధికారులను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తిరుపతి జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ డిమాండ్ చేశారు.

వర్షంలోనే కట్టెల పొయ్యిమీద వంట చేస్తున్న మహిళ

స్విమ్స్‌లో త్వరలో రోబోటిక్ సర్జరీలు

సమావేశంలో మాట్లాడుతున్న స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: స్విమ్స్‌లో త్వరలో వివిధ విభాగాల ఆధ్వర్యంలో జరిగే సర్జరీల కోసం రోబోటిక్ టెక్నాలజీని వినియోగించేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ తెలిపారు. స్విమ్స్ సర్జికల్ అంకాలజీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో వికేంద్రీకరణ ఎక్సలెన్స్, డెమోక్రట్యిజింగ్ యాక్సెస్: భారతదేశంలో ఆరోగ్య సంరక్షణకు ఉజ్వల భవిష్యత్తు) అనే అంశంపై సింహాద్రి సత్యనారాయణ రావు 4వ ఛ్యెర్ ఒరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా సేవలందించిన సింహాద్రి సత్యనారాయణ రావు జ్ఞాపకార్థం, వారి కుమారుడు డాక్టర్ చంద్రశేఖర్ రావు ప్రతి ఏడాదీ సర్జికల్ ఆంకాలజీ విభాగంలో ఛ్యెర్ ఒరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా సర్జికల్ రోబోటిక్ టెక్నాలజీలో విశేష కృషి చేస్తున్న న్యూఢిల్లీకి చెందిన ఎస్ఎస్ఐ ఇన్నోవేషన్స్ ఆసియా పసిఫిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ విశ్వజ్యోతి, పి.శ్రీవాత్సవకు గోల్డ్ మెడల్ ప్రదానం చేసి సన్మానించినట్లు తెలిపారు. క్యాన్సర్ విభాగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునాత ప్రక్రియలపై వైద్యులు, వైద్య విద్యార్థులు పట్టు సాధించాల్సిన అవసరం వుందన్నారు. ఈ ఎండోమెంట్ ఒరేషన్ కార్యక్రమానికి మొత్తం రూ.11,00,000/- ఆర్థిక సహకారంను సర్జికల్ అంకాలజి విభాగానికి అందచేయడం జరిగిందని తెలిపారు.

ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం

ప్రజాశక్తి - తిరుమల: మంగళవారం తిరుమలలో టీటీడీ పాలక మండలి సమావేశం టిటిడి ఛైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల బుక్ లెట్‌ను ఛైర్మన్ ఆవిష్కరించారు. సీఎం అదేశాల ప్రకారం ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 5 వేల ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. దేశంలోని అన్ని టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాదాల వితరణకు ఆమోదం తెలిపారు. రూ. 37 కోట్లతో ఒంటిమిట్టలో వంద గదులతో వసతి సముదాయం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. మరో 3 కోట్లతో ఒంటిమిట్టలో పవిత్రవనం నిర్మాణం ఆమోదం తెలిపారు. టీటీడీ గోశాల నిర్వహణ పై ప్రత్యేక నిపుణుల కమిటీ ఏర్పాటు చేసేందుకు, తిరుమలలో టీటీడీ గదుల బాడుగలు క్రమబద్ధీకరణకు కమిటీ ఏర్పాటుకు అమోదం తెలిపారు. కాణిపాకంలో 25 కోట్లతో టీటీడీ అతిథి గృహం, కళ్యాణమండపాలు నిర్మించాలని నిర్ణయించారు. వైకుంఠద్వార దర్శనాలపై నిపుణుల కమిటీ ఏర్పాటుకు బోర్డు చేయాలని నిర్ణయించారు. వైకుంఠద్వార దర్శనాలు గతంలో లాగే 10 రోజులు పాటు నిర్వహిస్తామని, టోకన్లు జారీ విధానంలో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తామని తెలిపారు. సాధ్యమైనంత ఎక్కువమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటామని నిర్ణయించారు. తెలంగాణ కరీంనగర్‌లో రూ..30 కోట్లతో ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. టీటీడీ ప్రొక్యూర్మెంట్ సెల్‌లో అవకతవకలు జరిగినట్టు గుర్తించామని, ఏసీబీతో విచారణ చేయించాలని నిర్ణయించారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కెబిఆర్ నగర్‌లో స్థానికులకు ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు నిత్యవసర సరుకులను స్థానిక టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి చంద్ర, నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తుఫాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతమైన కెబిఆర్ నగర్ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టిడిపి కమిటీ నాయకులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టిడిపి నాయకులు ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, వార్డు సభ్యులు రమేష్, పట్టాభి, సంతోష్, నవీన్, జయశంకర్, జనార్ధన్, అజీస్ భాష, పెరుమాళ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విపత్తులోనూ.. విధులా..?

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: శ్రీ సిటీ పారిశ్రామిక వాడలో రోజూ దాదాపు 50 వేల మంది కార్మికులు కష్టతరమైన పనుల్లో నిమగ్నమై ఉంటారు. ఇప్పుడు తుఫాన్ విధ్వంసం ముంచుకొస్తున్న రోజుల్లో, వాళ్లు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం ఆందోళనకరంగా మారింది. వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తున్నప్పటికీ, కంపెనీల యాజమాన్యం మాత్రం పనికి రావాల్సిందేనని, లేకపోతే జీతం కట్ చేస్తామని, లేదా తొలగిస్తామని హుకుం జారీ చేస్తున్నారు. తుపాను నేపథ్యంలో ఇంట్లో పిల్లలు, పెద్దలు, భయాందోళనలోఉండగా, పొట్టకూటి కోసం విధులకు వెళ్లాల్సి వస్తోంది. విపత్తు కాలంలో సెలవులిప్పించి, ప్రాణ రక్షణ కల్పించాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శంకర్ నాయక్ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు, టీడీపీ ఎస్సీ ఎస్టీ నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర గిరిజన సలహా మండల సభ్యులు సుబ్బయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మదనపల్లిలో శంకర్ నాయక్ నోటి దురుసుతో కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేశారని, ఉన్నత స్థాయి హోదాలో పనిచేసిన శంకర్ నాయక్ వ్యభిచార గృహంలో పోలీసులకు దొరికిపోయికూడా కూటమి ప్రభుత్వ పనితీరుపై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే శంకర్ నాయక్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి - చంద్రగిరి, రామచంద్రాపురం : చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం మండలాలకు చెందిన పలువురికి 9 లక్షల 38 వేల 756 రూపాయల సిఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పులివర్తి నాని అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూనిటీ మార్చ్ గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన "సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్" లో భాగంగా మంగళవారం ఎస్వీయూ ఉపకులపతి ఛాంబర్ లో వర్సిటీ విసి ఆచార్య నర్సింగారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, మై భారత్ జిల్లా కోఆర్డినేటర్ ప్రదీప్ బెహరా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. తిరుపతిలో అక్టోబర్ 30 గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు ఈ పాదయాత్ర ఎస్.వి ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి కచాపీ ఆడిటోరియం వరకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హాజరవుతారని చెప్పారు.

వర్సిటీని అభివృద్ధి చేయండి

విసి ఆచార్య టాటా నర్సింగారావును సత్కరిస్తున్న వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హరిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు ప్రపంచ స్థాయిలో ఎంతో గొప్ప చరిత్ర కలిగి ఉందని, అయితే వివిధ కారణాలతో బోధనా, పరిశోధనా రంగంలో రాష్ట్రంలోని అన్ని వర్సిటీల కంటే వెనుకబడిందని అకడమిక్ క్యాలెండర్‌ను గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హరిప్రసాద్ రెడ్డి నూతన విసి ఆచార్య టాటా నర్సింగారావుకు సూచించారు. ఇటీవల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి నూతన ఉప కులపతిగా నియమితులైన ఆచార్య టాటా నరసింహారావుని మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ విద్యార్థి నాయకుడు వి. హరిప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

ముక్కంటి సేవలో అంబానీ కుటుంబం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం అనుమోల్ అంబానీ కుటుంబం విచ్చేసింది. వీరికి ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాల పలకగా, కొట్టే సాయి ప్రసాద్ ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు.

పారిశుద్ధ్యంపై ఎన్‌సిసి అవగాహన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్.సి.సి. అధికారులు ముందుకొచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎన్.సి.సి. అధికారులు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ను కలిశారు. సామాజిక సేవ, సమాజ అభివృద్ధికి ఎన్.సి.సి. అందిస్తున్న సేవలను వివరించారు. తమ క్యాడెట్ల ద్వారా పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, విపత్తుల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

పాలకొండ సత్రం.. సమస్యలే నిత్యం

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్ : వెంకటగిరి మండలం, సోమసానిగుంట పంచాయతీ, పాలకొండ సత్రం అరుంధతీయులు సమస్యల వలయంలో జీవనం గడుపుతున్నారు. సరైన రోడ్లు లేక, అరకొర సిమెంటు రోడ్లకు సైడ్ కాలవలు లేక, పక్కా ఇళ్లు లేక, చివరకు స్మశానానికి కూడా దారి లేక ఇబ్బందులు పడుతున్నారు.

శ్మశానానికి వెళ్లేందుకు దారి ఏది ..?

దళితుల స్మశానానికి సరైన దారి సౌకర్యం లేదు, డొంకదారి మాత్రమే ఉంది. ఈ దారి కూడా ఆక్రమణలకు గురైంది. ఆక్రమణదారుల నుండి డొంక దారిని విడిపించి దళితుల స్మశానానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని దళితులు కోరుతున్నారు. ఈ వర్షంలో స్మశానానికి మృత దేహాలను తీసుకెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి స్మశానానికి రోడ్డు వేయించాలని ప్రజాశక్తి దృష్టికి తీసుకువచ్చారు.

రహదారి బురద మయం

చచ్చినా దారేది..?

బురదమయంగా మారిన దళితవాడ వీధులు

వర్షాలతో పాలకొండ సత్రం, దళితవాడ వీధులు బురదమయమయ్యాయి. ఇంట్లో నుండి బయటకు రావాలంటే బురదలో నడవాల్సిందే. ఈ దళితవాడకు మోక్షం ఎప్పుడు కలుగుతుందో, ఈ రోడ్లు ఎప్పుడు బాగుపడతాయోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు స్పందించి సిమెంట్ రోడ్లు వేయించాలని కోరుతున్నారు.

చెడిపోయిన చేతి బోరు

గత పది సంవత్సరాల నుండి దళిత వాడలో చేతిబోరు చెడిపోయి ఉంది. ఈ బోరులో నీరు తాగడానికి ఉపయోగపడేదని స్థానికులు తెలిపారు. ఈ బోరుని వదిలేసి, మరో బోరు వేయించి, మోటార్ బిగించి నీరు సప్లై చేస్తున్నారు. ఈ బోరులో శుద్ధ నీరు వస్తోందని, అవి తాగి అనారోగ్యం పాలవుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వక్తం చేశారు. అధికారులు స్పందించి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మరమ్మతుకు నోచుకోని బోరు

రోడ్డు లేక అవస్థ

చీటీల పేరుతో మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు జయచంద్ర తదితరులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చీటీల పేరుతో లక్షల రూపాయలు మోసం చేసిన దుర్గసముద్రం గ్రామానికి చెందిన జయసింహారెడ్డి, సుమతి, మునికృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డిలపై కఠిన చర్యలు తీసుకొని తమకు నగదు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు జయచంద్ర పలువురు జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన వీరు లక్ష నుండి కోటి రూపాయల వరకు చీటీలు వేసుకొని నగదు చెల్లించకుండా ఊరు వదిలి 2015లో పారిపోయారన్నారు. తదుపరి 2021వ సంవత్సరంలో గ్రామానికి వచ్చి 200 మంది వద్ద సంతకాలతో ఉన్న ఖాళీ ప్రామిసరీ నోట్లను పెట్టుకొని కోర్టుకు వేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై 2023లో తిరుపతి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా వారు స్పందించకపోవడంతో మరింతగా రెచ్చిపోయి ఆగడాలు చేశారన్నారు. వీరి ఆగడాలను తట్టుకోలేక 2025లో మళ్లీ జిల్లా ఎస్పీకి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర విచారణకు రాకుండా కుంటి సాకులు చూపుతూ ఆధారాలు లేవని బెదిరించసాగారన్నారు. ప్రస్తుతం ఓటేరు చలపతి టవర్స్‌లో కాపురం ఉంటున్న వీరిపై పోలీసులు తగిన విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

ఇంటి స్థలం, పట్టా ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఇంటి స్థలం, పట్టా ఉన్నవారు ఆన్ లైన్‌లో ధరఖాస్తుచేసుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, ఆవాస్ ప్లస్ సర్వే ద్వారా ఇంటి స్థలం, పట్టా ఉన్నవారు నవంబర్ 5వ తేదీ లోపూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలని తెలిపారు.

30న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణను వసంత మండపంలో నిర్వహిస్తారు. అంతకు మునుపు మృత్సంగ్రహణం, ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణలోని కళ్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు

అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణోత్సవం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కంద షష్టి ఉత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం స్వామివారికి అమ్మవారికి వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు ఆలయంలోని పరివారదేవతలకు అభిషేకాలు అలంకరణలు పంచామృతాభిషేకాలు చేశారు. సాయంత్రం విఘ్నేశ్వర పూజ కలిసి పూజ కలిసి స్థాపన ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అమ్మవారికి అత్యంత వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి అమ్మవారికి కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుందరం, అర్చకులు శరవణ తదితరులు పాల్గొన్నారు,

ప్రొఫెసర్ కోదండరాంకు ఘన సత్కారం

ప్రొఫెసర్ కోదండరాంను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలంగాణ జన సమితి నాయకులు ప్రొఫెసర్ కోదండరాంను మంగళవారం హైదరాబాద్‌లో ఓబిసి సౌత్ ఇండియా అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు, ఓబీసీ సెమినార్ కార్యక్రమాలను ఆయనకు వివరించామని శ్రీనివాసులు తెలిపారు. అలానే రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ కేజీ కృష్ణమూర్తిలను కూడా ఘనంగా సత్కరించామని తెలిపారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను పురస్కరించుకుని మంగళం, ఆశాలత కన్వెన్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ శాఖ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను, విశిష్ట సేవలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ ఈరోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజలను భాగస్వామ్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాతలను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహర చారి, నాగభూషణ రావు, శ్రీనివాస రావు, డిఎస్పీలు వెంకటనారాయణ , శ్రీలత, ప్రసాద్, శ్రీనివాసులు, రామకృష్ణ ఆచారి, చందు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజలు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాల పరిశీలన

పునరావాస కేంద్రాలను పర్యవేక్షిస్తున్న తహశీల్దార్ రాజశేఖర్

ప్రజాశక్తి - సత్యవేడు: మంగళవారం సత్యవేడు మండలంలో తుఫాన్ బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సత్యవేడు మండల తహశీల్దార్ రాజశేఖర్ పరిశీలించారు. పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. మండలంలోనీ బాలగోపాలపురం బాధితులకు రాజగోపాలపురం పాఠశాలలో, దాసు కుప్పం బాధితులకు ఓ వసతి గృహంలో, విఆర్ కండ్రికకు చెందిన బాధితులకు స్థానిక పాఠశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మూడు పునరావాస కేంద్రాలలో 70 మంది బాధితులకు అల్పాహారం భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు చేపడు తూ అనునిత్యం మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రభుత్వ అధికార బృందం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అందించిన హెచ్చరికలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వీఆర్వో కలైవన్నన్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, ఆరేపల్లి, రంగంపేట ప్రాథమిక పాఠశాల సమీపంలో విద్యుత్ స్తంభం కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. విద్యుత్ స్తంభాలను ఆనుకొని డ్రైనేజీ కాలువ ఉన్నందున, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు కూలిపోయే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు విద్యుత్ స్తంభానికి మరమ్మతుల చేపట్టాలని, లేదా వేరే ప్రాంతానికి మార్పు చేయాలని కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ప్రజాశక్తి -ఏర్పేడు : విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన ఘటన ఏర్పేడు మండలం, చిన్న అంజిమేడులో చోటుచేసుకుంది. గాండ్ల చిత్తనూరు గీత అనే మహిళ పాడి రైతు ఆవును తమ పొలం వద్ద మేతకు వెళ్లి తిరిగి వస్తుండగా వర్షం కురుస్తుండడంతో దారి మధ్యలో పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరు తగిలి ఆవు అక్కడకక్కడే మృతి చెందింది. దీంతో ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. ఆవు విలువ 30 వేలు ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

బురదలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి -కోట : కోట మండలం, కోట క్రాస్ రోడ్డు సమీపం, చల్ల కాలవ బ్రిడ్జి మార్గంలో ఆర్టీసి బస్సు బురదలో కూరుకుపోయింది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బస్సు ప్రక్కకు దిగి బురదలో కూరుకుపోయిందని స్థానికులు తెలిపారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవలన ఆర్ అండ్ బి రోడ్డుకు ప్రక్కనే కేబుల్ వైర్ల కోసం గుంతలు త్రవ్వి పూడ్చడం జరిగింది. దీని వల్లనే ఆర్టీసీ బస్సు చక్రం పక్కకి తొలగిందని స్థానికులు తెలిపారు.

క్రైం న్యూస్

బస్సును ఢీకొట్టిన లారీ.. డ్రైవర్‌కి, కండక్టర్‌కి గాయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు–చెన్నై జాతీయ రహదారిపై కోప్పేడు వద్ద సత్యవేడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును, లారీ ఢీకొట్టిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ చంద్రారెడ్డి కాలి ఎముకలు విరిగిపోయాయి. కండక్టర్ లోకేష్ బాబుకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉండగా, ఎవరికి ఇబ్బంది కలుగలేదు. నింద్ర పోలీసులు లారీ డ్రైవరును అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు గంగ కాలువలో తేలిన షరీఫ్ మృతదేహం



షరీఫ్ మృత దేహం, ఫైల్ ఫోటో

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా, బుచ్చినాయుడు కండ్రిగ మండలం, కుంభాకం సమీపం తెలుగు గంగ కాలువలో పడి, ఓ బాలుడిని కాపాడబోయి గల్లంత అయినా కారు డ్రైవర్ షరీఫ్ అలియాస్ బాబు (40) మృతదేహం మంగళవారం ఎంజీ నగర్ ప్రాంతంలో లభ్యమయినట్లు బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య, సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తెలియజేశారు. రెండు రోజులుగా షరీఫ్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంగళవారం ఎం జి నగర్ ప్రాంతంలో షరీఫ్ మృతదేహాన్ని బయటకు తీసామని, మృత దేహాన్ని సత్యవేడు హాస్పిటల్‌కు తరలించామని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం నాయకులు దాసరి జనార్ధన్

వృత్తిరీత్యా డ్రైవర్‌గా ఉండే షరీఫ్‌ను కారు కడగడానికి పిలిచి తన ప్రాణాలు పోవడానికి కారణమైన ఇరిగేషన్ ఏఈ బాబుపై కేసు నమోదు చేసి, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సత్యవేడు సిపిఎం డివిజన్ కార్యదర్శి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు.

ఎర్రచందనం స్వాధీనం.. స్మగ్లర్ అరెస్ట్

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: అటవీ క్షేత్ర అధికారి వెంకటరమణకు అందిన సమాచారం మేరకు సోమవారం రాత్రి బసన్నగారిపల్లి నుండి వుస్తికాయలపెంట, ఎర్రవారిపాలెం, భాకరాపేట మీదుగా కారులో తమిళనాడుకు ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్నారని, తన సిబ్బందితో కలసి కాపు కాయడం జరిగిందని, అటవీ శాఖ అధికారులు మీడియాకు తెలిపారు. దేవరకొండ బీట్ పరిధిలో భాకరాపేట తలకోన రోడ్డు మార్గంలోని నవ ఫుడ్ క్వాలిటీ ఫ్యాక్టరీ సమీపంలో కాపుగాయగా 28వ తేదీ మంగళవారం ద్విచక్ర వాహనం, కారు వేగంగా రావడంతో అనుమానంతో కారును ఆపే ప్రయత్నం చేయగా ద్విచక్ర వాహనంలో ఉన్న వ్యక్తి పారిపోగా కారులో ఉన్న వ్యక్తిని చుట్టుముట్టి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తి తమిళనాడుకు చెందిన అజిత్ కుమార్ మురళి అని, అతని వద్దనుంచి ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడ్డ ఎర్రచందనం బరువు 285 కేజీలు ఉండగా వీటి విలువ సుమారు 20 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ బిఓలు, రాజేష్ కుమార్, ప్రదీప్ చాంద్, సదాశివయ్య, నిఖిల్, డ్రైవర్ శంకర్ రోహిత్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDITINAL DISTRICT JUDGE.:TIRUPATHI
EP.No. 03 of 2024
A.C.P(CNICA-Five Star) no160/2023

M/S. Five Star Business Finance Limited, Srikalahasti represented by its Authorized Signatory K. Jayachandra ..Decree Holder

Versus

P.Devayani and others..Judgment debtors

NOTICE TO THE JUDGMENT DEBTORS No.1

To
1 P.Devayani, W/o Bali Reddy,
residing at D. No. 1-49C,
Thimmapuram, Puttur,
Chittoor A.P.-517523

Madam/Sir,
Please take notice that the above named Decree Holder filed the above E.P. for sale of the E.P. Schedule properties for due realization of the E.P. amount against you and the above case is posted to **19-11-2025** before the said court for your appearance. Please be present on the said date before the said court at about **10.30 A.M.** to raise objections if any either in person or through an advocate. If you fail to do so the matter will be decided ex-parte.

Sd/- **SRI M.PAPAIAH** B. Com., LLB.,
Advocate for the Decree Holder
Place: Tirupathi, Date: 28-10-2025

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) - PILER.
E.P.NO. 47/2018 IN OS NO.14/2016

Decree Holder: Sri Mekala Narayana Reddy
Judgment Debtor: Sri P. Chandrachari

RULE 54 NOTIC TO JUDGMENT DEBTOR

Sri P. Chandrachari, S/o Raghavachari, Boddireddigaripalli, Jangavandlapalli Panchayat and Post, Chinnagottigallu Mandal, Chittoor District.

Sir,
Please take notice that the above DHR filed the above execution petition against you for attachment and sale of the notice schedule properties in the above court to recover the EP amount from you and the said case is posted to 21-11-2025 at 10:30 A.M. for your appearance either in person or through an advocate and to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.

SCHEDULE

Tirupati District - Chinnagottigallu Sub-District - Thippireddigaripalli Revenue Village of Chinnagottigallu Mandal.

Item No.	Survey Nos.	Classification of land	Extension in Acres	Value in Rs.
1.	1369	Dry	Acre 2.05 Cents	Rs.1,25,000-00
2.	1370/1	Dry	Acre 0.20 Cents	Rs. 15,000-00
3.	1370/2	Dry	Acre0.64 Cents	Rs. 50,000-00
			Total:	Rs.1,90,000-00

By order of the Court.
G. SIVA KUMAR REDDY,
Advocate,
PILER-517 214.
Mobile: 99518 96569.